# నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్, సిరికొండ గ్రామపంచాయతీ, ఇంద్రవెల్లి మండలం ముత్నూర్, ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అవసరమైన పత్రాలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని



సూచించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అధికారులను తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ తనిఖీలలో ఐటిడిఏ ఉట్నూర్ పీవో యువరాజ్ మర్మాట్, తహసిల్దార్లు రమేష్, తుకారాం, ప్రవీణ్ కుమార్, ఎంపీడీవోలు నరేష్, రాయిస్ ఉల్లా, జీవన్ రెడ్డి, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.


# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 29, నవంబర్ 2025


## గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

2

## గెలుపు అందరి బాధ్యత

**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

## నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**



2

## కార్యకర్తలే పార్టీకి వెన్నుముకలు

**డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క**

2

## క్రీడలు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయి

**జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్**

## జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సమన్వయ సమావేశం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి.రమేష్**


**ఆసిఫాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

రాజీమార్గాన కేసుల పరిష్కారం కోసం డిసెంబర్ 21వ తేదీన తలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై డిసెంబర్ 2న సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన భవనంలో పోలీసు, ఆబ్కారీ, అటవీ శాఖల అధికారులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్టాండింగ్ కౌన్సిల్ భీమా సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎంవి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, విద్యుత్, బ్యాంకింగ్, భూములు, వివాహ, కుటుంబ కలహాలు, మోటారు వాహనాల ప్రమాదాలు, ఎన్ఐ యాక్ట్, చిట్ ఫండ్స్, చెక్ బౌన్స్, ఇతర కాంపౌండబుల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమన్వయ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రతినిధులు, సభ్యులు హాజరు కావాలని తెలిపారు.

## వార్త కథనానికి స్పందన

**మంచిర్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త**

మంచిర్యాల ఆసిఫాబాద్ రెండు జిల్లాల మధ్యల, శ్రీనివాస గార్డెన్ దగ్గర చెన్నూరు నియోజవర్గం మంచిర్యాల నియోజకవర్గ కలిపే రహదారి ప్రమాదకరంగా మారిందని వార్తాపత్రికలో మంగళవారం ప్రచురితమైన ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా..! అనే వార్తకు ప్రభుత్వాధికార యంత్రంగా స్పందించి మట్టి పోసి చదును చేసి రహదారి మరమ్మతులు చేపట్టారు. రహదారి పూర్తిగా వేసప్పటికిని ఎంతో కొంత ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని, స్పందించిన ప్రభుత్వ అధికార యంత్రాంగానికి ప్రయాణికులు పట్టణవాసులు అభినందలు తెలియజేశారు.



ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...!

మంగళవారం ప్రచురితమైన వార్త కథనం



మరమ్మత్తుల అనంతరం రహదారి

# నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట, నవంబర్ 28, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను నిర్ణీత గడువులోగా మాత్రమే స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట, రెబ్బెనపల్లి, చెల్కగూడ గ్రామాలకు కొర్విచెల్మ గ్రామపంచాయతీ, నెల్కివెంకటాపూర్, వందూర్ గూడ, చింతపల్లి, తానిమడుగు గ్రామాలకు నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీ, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలకు ద్వారక గ్రామపంచాయతీ, మ్యాదరిపేట, మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి గ్రామాలకు మ్యాదరిపేట గ్రామపంచాయతీ, దండేపల్లి, కర్ణపేట, నర్సాపూర్



గ్రామాలకు దండేపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీన సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్

మిగతా 2లో..

## కుటుంబ సభ్యులకు పరామర్శ



**ఆదిలాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

బజార్‌హత్నూర్ మండలంలోని బొస్రా గ్రామానికి చెందిన సొంటక్కే లక్ష్మణ్ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



పార్టీలో చేరిన వారితో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

**కాగజ్‌నగర్, నవంబర్ 28, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి పని చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం పెంచికల్పేట్ మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ భక్తు రాంచందర్, మాజీ ఎంపీటీసీ భక్తు పార్వతి బిఆర్ఎస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, బోయిరే నానయ్య, ఘనపురం నాగేష్, జునగరి మధుకర్, పోషన్న, ప్రభాకర్, తెలిగే రాజన్న, సయిరే శ్రీనివాస్, కడంబా శ్రీనివాస్, దందేరా మహేష్, సాయి, బొట్టుపల్లి హరీష్, శేఖర్, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు అందరి బాధ్యత



**ఆదిలాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

గెలుపు అందరి బాధ్యత, వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనబెట్టి పార్టీ గెలుపుకోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బీంపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థులు గెలిపించుకునేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లోని కార్యకర్తలందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం అందించే 10 లక్షల నిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే ఆ పంచాయతీకి అదనంగా 10 లక్షలు మంజూరు చేస్తానని ఆడే గజేందర్ హామీ ఇచ్చారు. గెలుపు అందరి బాధ్యత. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## పంటల అవశేషాలను కాల్చకూడదు

**నేరడిగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త:**

రైతులు పంటల కాలం పూర్తి కాగానే అవశేషాలను కాల్చకూడదని ఏఈవో శ్యామ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తేజాపూర్ క్లస్టర్ పరిధిలో రైతులకు అవగాహన కల్పించారు. పంటల వ్యర్థాలను నేలలో కలియ దున్నినట్లయితే సేంద్రీయ కర్బన పదార్థాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. సింగిల్ సూపర్ఫాస్ఫేట్ను చల్లితే వ్యర్థాలు తొందరగా కుళ్లి నేలను గుల్లబారుస్తుందని తెలిపారు. దీంతో నేలలో పోషకాల లభ్యత పెరిగి పంటల దిగుబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. పంటల వ్యర్థాలు కాల్చడంతో వాయు కాలుష్యం ఏర్పడి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయి

### జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్



**ఉట్నూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

క్రీడలు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయని జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో ఏకాగ్రతను పెంచి ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని అన్నారు. ఆటలలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, నిర్ణీత సమయాలకు ప్రాక్టీస్ చేయడం, నియమాలను పాటించడం వంటివి జీవితంలో విలువైన పాఠాలుగా నిలుస్తాయని అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వినోద్ కుమార్, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం వివరాలను సేకరించి ట్యాబ్ లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఆదిలాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

డిసెంబర్ 4న తలమడుగు మండలంలోని సాయిలింగిలో జరిగే సాయి బాబా బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ఆహ్వాన పత్రికను లింగి గ్రామస్తులు అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఉత్సవానికి హాజరు అవుతానని హామి ఇచ్చారు.

## నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

**నస్పూర్, నవంబర్ 28, ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శక్రవారం నస్పూర్ పట్టణంలోని ఆక్స్‌ఫోర్డ్ హై స్కూల్‌లో గత మూడు రోజులుగా జరిగిన ఇన్స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలు వారి ప్రతిభను వెలికి తీస్తాయని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు సైన్స్‌కి ప్రాముఖ్యత ఇస్తున్నాయని, అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. డీఈవో యాదయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇన్స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని గొప్పగా జరుపుకున్నామని, మంచిర్యాల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అర్హత సాధిస్తున్నారని, విద్యార్థులు అద్భుత ప్రదర్శనలు చేశారని పేర్కొన్నారు. అనంతరం ఇన్స్పైర్‌కు వివిధ విభాగాలలో రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ కు ఎంపిక అయిన 11 మంది విద్యార్థులకు బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గెలిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్, నస్పూర్ ఎంఈఓ పద్మజ, ఎస్ ఓ విజయలక్ష్మి, ట్రస్మా నాయకులు మల్లెత్తుల రాజేంద్రపాణి, రామకృష్ణారెడ్డి, ఉపేందర్, దేవన్న, సిద్దయ్య, మైదం రామకృష్ణ, ఊట్ల సత్యనారాయణ వివిధ మండలాల ఎంఈఓలు, అధికారులు, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట I ఇంక్లైన్‌లో శాంతి చండీయాగం

### వార్షికోత్సవ వేడుకల్లో భక్తుల సందడి



**మందమర్రి, నవంబర్28, ప్రభాతవార్త**

కాసిపేట 1 ఇంక్లైన్ గని ఆవరణలో శ్రీ మైసమ్మ అమ్మవారి 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శాంతి చండీయాగం, మహా ప్రసాద వితరణ (అన్నదాన) కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, గని మేనేజర్ సతీష్, ఏఐటియుసి మరియు ఇతర యూనియన్ సభ్యులు హాజరయ్యారు. పూజా కార్యక్రమాల్లో మేదరి రాములు, ఎన్నమ్ ప్రశాంత్, కుమ్మరి కుంట సత్యనారాయణ, డి. సతీష్ మేనేజర్, ఎస్. నాగేశ్వరరావు, ఉస్కి మల్ల శ్రీధర్, టి. రామారావు కాంట్రాక్టర్ దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. యాగం అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు.

## ఎమ్మెల్యే ఏలేటి సమక్షంలో పలువురు బిజెపిలో చేరికలు



**సారంగాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

మండలంలోని ఇప్పచెల్మ, హనుమాన్‌తండా, సేవాదాస్‌నగర్, బోరింగ్‌తండా, లక్మీపూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష ్యంగా ప్రతీ ఒక్కరూ కృషిచేసి, గ్రామాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారాయణ, వినోద్, ప్రకాష్, రవి, రంజిత్, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసిన తహసిల్దార్



చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న తహసిల్దార్ జ్యోత్స్న

**తాండూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** మండలంలోని రేపల్లెవాడ వద్ద గల మంచిర్యాల కుమురం భీం ఆసిఫాబాద్ అంతర్ జిల్లాల సరిహద్దు చెక్ పోస్టును శుక్రవారం స్థానిక తహసిల్దార్ జ్యోత్స్న తనిఖీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేయాలని, అక్రమ మద్యం, డబ్బు నజరానలు రవాణా జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉంటూ నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి



జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కెరమెరి, నవంబర్ 28 ప్రభాతవార్త :** శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతిని మాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కెరమెరి మండల మాలి సంఘం అధ్యక్షుడు కొట్రంగే తిరుపతి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్య పేద అనగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన కృషిని కొని ఆడారు చదువులతోనే వెలుగులు నిండుతాయని చెప్పిన గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే అని ప్రతి ఒక్కరూ బాటలో నడిచి సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి



**తాండూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** స్థానిక సంస్థలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని తాండూరు సిఐ దేవయ్య కోరారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలు, అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై కిరణ్ కుమార్ లతో కలిసి సీఐ పరిశీలించారు. 15గ్రామపంచాయతీ పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ఏర్పాట్ల గురించి అధికారులు పరిశీలించారు. ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ కోరారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నుముకలు

### డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సుగుణక్క

**కెరమెరి, నవంబర్ 28, ప్రభాతవార్త :** కార్యకర్తలే పార్టీకి వెన్నుముక లాంటి వారని కొమురం భీం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క అన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు చేయొద్దని కలిసిమెలిసి అభివృద్ధికి పాటుపడాలన్నారు ఒకే పార్టీలో వర్గాలు ఏర్పడితే మూడవ వ్యక్తి లాభం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు ఉద్యమకారులను కూడా గుర్తించ నటువంటి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రాంతాలను అభివృద్ధి చేసి బంగారు తెలంగాణకు ఎంతో పాటు పడ్డాము కానీ ఈరోజు బతకలేని తెలంగాణను మన చేతుల్లో పెడితే గౌరవ రేవంతన్న అనుకున్న హామీలు నెరవేర్చడానికి కృషిచేసి పేదలకు న్యాయం చేశారన్నారు. ప్రజల మధ్య ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ అన్న అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. ఈరోజు పార్టీ కోసం పనిచేసే వాళ్లను కాంగ్రెస్ పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. ఈ సుగుణక్క ఎక్కడిది? నిన్న వచ్చింది సుగుణక్క. కానీ ఈరోజు మీరందరూ కలిసి సుగుణక్కను లీడర్ చేశారు. కాబట్టి నేను మీ ముందు మాట్లాడుతున్నాను. మీ అందరికీ చేతులెత్తి పాదాభివందనం చేస్తున్నాను. ఆడబిడ్డ ఏమి చేయలేదనుకోవద్దు. ఒక ఆదిశక్తి కూడా. తల్లిలా అందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని సంరక్షి ంచే బాధ్యత తమపై ఉందన్నారు. నేను కూడా కార్యకర్తలాగా పని చేస్తూ వెనుకంజ వేయకుండా గూడెం, పల్లెలు,ప్రాంత అభివృద్ధికి పాల్పడతానన్నారు. ఏదైనా ఉంటే నాతో గొడవ పడండి కానీ పార్టీలో విభేదాలు తీసుకురాకండి. మహిళ అని చూడకుండా ఏ సమస్య ఉన్న ఈ సమయంలోనైనా నాకు ఒక్క ఫోన్ చేయండి తప్పకుండా మీ సమస్య పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. నాతో సమానంగా మీ అందరూ లీడర్లుగా అయ్యేటట్లు చూస్తానని లోకల్ లీడర్లకు గుర్తింపు వచ్చేలా వాళ్ల సమస్యలు వాళ్లే పరిష్కరించుకునేలా తయారు చేయాలనే లక్ష్యంతో ఉన్నానన్నారు. అన్న అన్నట్టు ప్రొద్దున ఒక కండువా రాత్రి ఒక కండువా కప్పుకున్న వాళ్లను సస్పెండ్ చేసే అధికారం తనకు ఉందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ పార్టీ మండల అధ్యక్షులు కుసుమరావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సరళి పర్యవేక్షణ



**నార్నూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రకీయను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ రావ్ శుక్రవారం పర్యవేక్షంచారు. అన్ని వివరాలతో కూడిన నామినేషన్ పత్రాలను స్వీకరించేలని అన్నారు. అయన వెంట ఎంపీడీఓ పుల్లరావ్, సూపరిండెంట్ గంగాసింగ్, పంచాయతీ కార్యదర్శి మోతిరాం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరామ్ నాయక్



**నార్నూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:** మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన కాంబ్లె హన్మంత్ విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ నాయక్ పరామర్శించారు. ప్రాఘాడ సానుభూతినీ తెలియజేశారు. పార్టీ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. అయన వెంట బిఆర్‌యస్ నాయకులు సయ్యద్ ఖాసీం, రూప్ దేవ్, ఫెరోజ్‌ఖాన్, యశ్వంత్‌రావ్, సుల్తాన్ ఖాన్, కనక ప్రభాకర్, కటుంబ సభ్యులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** తాంసి మండలంలోని జామిడి గ్రామానికి చెందిన సవ్వాయి స్వామి తండ్రి ఇటీవల స్వర్గస్తులైన, బీఆర్ఎస్ నాయకులు వినోద్ రెడ్డి బాబాయ్ బద్దం లస్మా రెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో మాజీ ఉపసర్పంచ్ చేరిక

**తాండూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గోపాల్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ మండిగ రవి తన అనుచరులతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ బలపరిచే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎండి జుబైర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పట్టేం విష్ణుకళ్యాణ్, నాయకులుముదిమాడుగుల సురేష్, శ్రీధర్, హరీష్, ఆదాంఖాన్, ముస్కెసాగర్, సమ్మి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

**మంచిర్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షునిగా పద్మశాలి సభ్యునికి పదవి ఇచ్చినందుకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యతిరేకించినందుకు గాను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోలీస్ కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని కూడా అనుభవించిన ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకుడు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గత 14 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ సింధాంతాలకు అంకితమై పార్టీ అధికార ప్రతినిధిగా పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నిస్వార్థంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తున్న నల్లగొండ జిల్లాకు చెందిన ఒక బీసీ నాయకుడు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పున్న కైలాస్ నేతకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పద్మశాలి పున్న కైలాస్ నేతకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి ఉత్తరం రాయడాన్ని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, బీసీ సంఘం నాయకులు శుక్రవారం మంచిర్యాల జిల్లా



ధర్నా చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో పద్మశాలీల మనోభావాలను గాయపరిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైఖరికి నిరసన తెలియజేస్తూ పున్న కైలాస్ నేతకు తమ మద్దతు తెలియజేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలు,పద్మశాలి సంఘం డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షునిగా కొనసాగే విధంగా సహకరించాలని లేనియెడల బీసీల, పద్మశాలీల ఆగ్రహానికి పార్టీ నష్టపోకుండా చేసుకోవాలని కోరారు. జిల్లాలో పద్మశాలీలను బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేసే కుట్రలో భాగంగా కైలాస్ నేతను డీసీసీ పదవి నుంచి తొలగించేందుకు వెంకట్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి పద్మశాలీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం బీసీ సంఘాల నాయకులు చిప్పరామస్వామి, ఆడిచర్ల రాజేశం, అశోక్ వేముల, పి శ్రీనివాస్, అంకం సతీష్, చెలిమెల అంజన్న, పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలి




మేడల్స్ అందుకున్న క్రీడాకారులతో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సిబ్బంది

**ఆసిఫాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి పేర్కొన్నారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కేలే ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్స్ పోటీలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక గిరిజన క్రీడ పాఠశాల గ్రౌండ్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా నలుమూలల నుండి 200 మంది బాలికలు పాల్గొన్నారన్నారు. బాలికలకు ఇదొక అద్భుతమైన అవకాశం అని తెలిపారు. ఇందులో అత్యంత ప్రతివ కనబరిచిన వారిని అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన ఇద్దరు శిక్షకులు నాగరాజు, మణికంఠ వారి ఆటను పరిశీలించి వివరాలు తీసుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు పంపిస్తామని కొమరం భీమాసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గుండం లక్ష్మణ్ తెలిపారు, ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి మెరిట్ సర్టిఫికెట్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఏసిఎంఓ ఉద్ధవ్, జిసిడిఓ శకుంతల, గిరిజన క్రీడల అధికారి మడావి షేకు, ఏటిడిఓ శివ కృష్ణ , క్రీడ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బండమీనారెడ్డి, క్రీడ పాఠశాల కోచులు విద్యాసాగర్, అరవింద్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

**మందమర్రి, నవంబర్28, ప్రభాతవార్త**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా (విగ్రహం వద్ద) ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ అధ్యక్షతన మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మాలి (పూలు సాగు చేసే వృత్తి) కుటుంబంలో జన్మించారని, సామాజిక అసమానతల నిర్మూలనకు జీవితాంతం పోరాడిన మహానుభావుడు అన్నారు. బడుగు, బలహీన, నగారిన వర్గాల విద్యా అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహిళా సాధికారతకు మార్గదర్శిగా నిలిచిన ఆయన




1871లో దీనబంధు అనే పత్రికను నడిపారని గుర్తుచేశారు.1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజం స్థాపించి సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహాత్మా పూలేకు చెందిన ఉద్యమంలో తెలుగువారైన సయాజి నాగు, వెంకటయ్య ముఖ్య పాత్ర పోషించినట్టు తెలిపారు. పూలే 1873లో రచించిన"గులాంగిర్ గ్రంథం అనేక మందిని ప్రభావితం చేసిందని పేర్కొన్నారు.బ్రాహ్మణ అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పూలే చేసిన పోరాటం, సమాన హక్కుల కోసం చూపిన దారిని ఆదర్శంగా తీసుకొని నేటి బీసీ వర్గాలు రిజర్వేషన్ల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**బజార్‌హత్నూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పలు కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బజార్‌హత్నూర్‌కు చెందిన చెవుల రత్నమాల ఇటీవల రోడ్డు ప్రమాదంలో, సొంటేకే లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని, ప్రమాదంలో రత్నమాల చనిపోగా, కుమారుడు చెవుల లక్ష్మణ్ కాలు విరిగి కదలలేని స్థితిలో ఉండగా, ఎమ్మెల్యే ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చెవుల లక్ష్మణ్ కుటుంబానికి తక్షణ సహాయం రూ.10 వేలు అందజేశారు. కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనిందే రాజారాం, సీనియర్ నాయకులు చిలుకూరి భూమన్న, జ్ఞానేశ్వర్, తాండ్ర శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి



**ఆదిలాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ పట్టణం భుక్తాపూర్‌లోని మహా ప్రజ్ఞ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో శుక్రవవారం మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గౌతమ బుద్ధుడు, డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా ఫూలే చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. కొవ్వొత్తులు, అగరబత్తులతో బుద్ధ వందన నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంటరాను నిర్మూలించేందుకు, అణగారిన వర్గాల పిల్లలకు విద్య అందించేందుకు పూలే చేసిన సేవలు అమూల్యం" అని తెలిపారు. సత్యశోధక సంస్థను ఏర్పాటు చేసి సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేశారు. భార్య సావిత్రిబాయి ఫూలేకు విద్య నేర్పి 18 పాఠశాలలు స్థాపించడం ఆయన సంస్కరణల గొప్ప ఉదాహరణ" అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సోగల సుదర్శన్, విఠల్ భూక్టే, దయానంద్ కుంబ్లే, కాంతారావు వాఘమరే, రాజు మాస్కే, దొంగ్రే రాకేష్, చిలుక రాజు, షీలా బాయి, అనసూయ బాయి, గంగాసాగర్ నారంజే పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**సారంగాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్టను రక్షించుకోవడం కోసం సేవ్ భీమన్న గుట్ట అనే నినాదంతో నాలుగవ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది. రిలే నిరాహార దీక్షకు మద్దతుగా గోపాల్‌పేట్, పలు గ్రామాల ప్రజలు సంఘీభావం తెలుపుతూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాటగారి సాయన్న మాట్లాడుతూ భీమన్న గుట్టకు తమకు అప్పగించేంతవరకు రిలే నిరాహార దీక్ష చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు సుంకర సాయి, ఆనంద్, రాజేష్, హరీష్, నరహరి, కృష్ణ పాల్గొన్నారు.



## మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షులు

మంచిర్యాల, నవంబర్ 28,ప్రభాతవార్త

వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. పోలీస్ యంత్రాంగం గతంలో అరెస్టు చేయడంలో జాప్యం చేయడం కారణంగా నిందితులు అరెస్టు కాకుండా హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని, అట్టి స్టే పై భాజపా న్యాయవాదులు హైకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో హైకోర్టు ఈరోజు స్టే వెకేట్ చేసిందని, దీనితో ఏట మధుకర్ మరణానికి కారణం అయిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడానికి మార్గం సుగమం అయిందని కనీసం ఇప్పుడైనా పోలీసులు వారిని అరెస్టు చేసి చిత్తశుద్ధిని నచాటుకోవాలని అన్నారు. గతంలో నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ అదే నిందితులతో అధికారిక కార్యక్రమాలు చేపడుతున్నారని, చాప పిల్లల పంపిణీ కార్యక్రమం చీరల పంపిణీ కార్యక్రమం లాంటి అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిందితులకు బాసటగా నిలుస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని వినోద్ ఇప్పటికైనా నిందితులను శిక్షించడానికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, సీనియర్ నాయకులు పానుగంటి మధు, మోటపలుకుల తిరుపతి, కాసెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

లింగాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :

నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షి ంచాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కేరమెరి మండలం కేస్లాగూడ, లింగాపూర్ మండలం కంచనపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షి ంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

నస్పూర్, నవంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 2వ విడత, 3వ విడత రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్



స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం మొదటి విడత నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ అభివృద్ధికి కృషి చేయాలి

**గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్‌కుమార్**

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త :

సిర్పూర్ కాగజ్‌నగర్ జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్,సొసైటీ చైర్మన్ గుడిమల్ల సందీప్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్ మనోహర్ చదివి వినిపించారు. ఈ సమావేశంలో సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్‌డిపోలను బలోపేతం చేసి,బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చేయాలనీ,అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం,కందులు,మొక్క జొన్న,సొయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. అవసరమైన చోట గోడౌన్‌లు రిపైర్స్ చేయాలనీ,వాటికీ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీసుకొని పనులు ప్రారంభించాలని, జీసీసీకి సంబంధించిన ఆస్తులని, భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథంలో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలనీ ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సిబ్బందికి సూచించారు. అనంతరం కాగజ్‌నగర్‌లోని జీసీసీ పెట్రోల్ బంక్ పరిశీలించి,రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ సిడం మనోహర్,అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ హేమలత, సిబ్బంది చందు, ప్రదీప్, కిష్టు, సత్యం, ప్రవీణ్, సొసైటీ సేల్స్ మెన్, అధికార, అనధికార డైరెక్టర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్‌కుమార్



జీసీసీ పెట్రోల్ బంక్ పరిశీలిస్తున్న మేనేజర్ సందీప్‌కుమార్

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

ఉట్నూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని సుజాత బాబాశ్యామ్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్‌తో కలిసి పులిమడుగు సర్పంచ్ అభ్యర్థిగా సుజాత బాబాశ్యామ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సుజాత బాబా శ్యామ్ మాట్లాడుతూ అభివృద్యే మా లక్ష్యం అని గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని కోరారు. మీ నమ్మకమే నా బలంగా పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని



అన్నారు. వాగ్దానాలే కాదు పనిచేసే నా సంకల్పమని ఈ ఒక్కసారి సర్పంచ్‌గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే

## జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు ప్రశంస పత్రం అందజేస్తున్న డీఈఓ

**తాండూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో స్థానిక విద్యా భారతి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు.జూనియర్ విభాగంలో నీటిని పొదుపు చేయడం అనే అంశంలో పి.వినయ్ ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం అనే అంశంలో ఈ. శాన్విలక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. ఈవిద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శ్రీ సురభి శరత్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ సురభి సౌమ్య, ప్రిన్సిపల్ సరోజిని, సైన్స్ విభాగం ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిసిపి, ఏసిపి

**జైపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహిస్తామని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. శుక్రవారం జైపూర్ మండలంలోని నర్వ, శివ్వారం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జైపూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్లు, ఎం.ఆర్.ఓ వనజా రెడ్డి, ఎంపిడివో సత్యనారాయణలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసులకు ఎన్నిక సమయంలో తీసుకోవాల్సిన నియమ నిబంధనలపై డిసిపి భాస్కర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సీఐ నవీన్ కుమార్, శ్రీరాంపూర్ సీఐ శ్రీలత, ఎస్సైలు శ్రీధర్, సంతోష్, లక్ష్మీప్రసన్న, శ్వేత, పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు తదితరులు పాల్గొన్నారు.

## ముసులమ్మ బోనాల జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

**వేమనపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త**

అత్యంత వైభవంగా జరిగే ముసులమ్మ బోనాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావాలనీ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అన్నారు. మండలంలోని ముల్కలపేట గ్రామ సమీపంలో కొలువైన ముసులమ్మ తల్లి జాతర శనివారం పట్నాలు, ఆదివారం ముసులమ్మ తల్లి జాతర మహోత్సవం జరగనుందని, ఆదివారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 12 గంటల నిర్వహించే బోనాల జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, జాతరకు వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.



# నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి

**ఉట్నూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని పులిమడుగు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అవసరమైన పత్రాలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని, అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఎన్నికల నేపథ్యంలో ఉట్నూర్ ఎక్స్ రోడ్ వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ అధికారులను ఐటిడిఎ పీవో యువరాజ్ మర్మాట్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో తహసిల్దార్లు ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

# నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**కెరమెరి, నవంబర్ 28, ప్రభాతవార్త :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమెరి, జైనూరు, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాలను సందర్శించి, సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ పత్రాల ధృవీకరణ, అభ్యర్థుల వివరాల నమోదు, అవసరమైన రికార్డుల నిర్వహణ అంశాలను పకడ్బందీగా నిర్వహించాలని, అభ్యర్థులు, ప్రతినిధులు, ప్రజల రాకపోకలు సజావుగా



ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద అనవసర గుంపులు, ప్రచారాలు, పోస్టర్లు, బ్యానర్లు లేకుండా చూడాలని, పోలీస్ శాఖతో కలిసి సమన్వయం చేసుకుంటూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ సమయంలో ఏ విధమైన చట్టవిరుద్ధ చర్యలు, అడ్డంకులు చోటు చేసుకుండా, శాంతి భద్రతల విషయంలో సున్నితమైన గ్రామాలు/వార్డులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా వచ్చిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అబ్దుల్ రహమాన్, ఎస్ సంపత్ కుమార్

**ఆసిఫాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడాలని టీయూడబ్ల్యూజే ( ఐజేయూ ) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, ఎస్ సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బతుకులు మెరుగు పడతాయని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమ కాలంలోనూ,ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో ప్రయాణించడం దారుణమన్నారు. నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3 తేదీన హైదరాబాద్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రెడిటేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టియూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి సతీష్, ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్ వేణుగోపాల్, వారణాసి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి రమేష్,టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు సురేష్ చారి, రాధాకృష్ణ చారి,నితీష్, రాజ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం నాయకులు రాజు, దాసరి సురేష్, సాయికుమార్, సంతోష్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 30న శ్రీరాంపూర్‌లో ఉద్యోగ క్రీడాకారులు, కళాకారుల ఆత్మీయ సమ్మేళనం



నస్పూర్, నవంబర్ 28, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్‌లో డిసెంబర్ 28న ఉద్యోగ క్రీడాకారులు, కళాకారులు, అధికారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. గురువారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం కోఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి, రిటైర్డ్ డీవైజీఎం (పర్సనల్) ప్రేమ్ కుమార్, సీనియర్ క్రీడాకారుడు గోవర్ధన్‌లు హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, డైరెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆత్మీయ సమ్మేళనం గోడ ప్రతులు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ నెల 30న జరగవలసిన ఆత్మీయ సమ్మేళనం అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 28కి వాయిదా వేసి జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనానికి శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని, సింగరేణి సీఎండీ బలరాం ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. క్రీడాకారులు, రిటైర్డ్ క్రీడాకారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్లు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ జీ ఆదిరెడ్డి, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 30న కోల్ ఇండియా కబడ్డీ పోటీలు, డిసెంబర్ 8 నుంచి సేఫ్టీ వారోత్సవాల ఉన్నందున ఆత్మీయ సమ్మేళనాన్ని డిసెంబర్ 28న జరుపుకోవడానికి కమిటీ సభ్యులు నిర్ణయించినట్లు తెలిపారు. డిసెంబర్ 28న జరుగను న్నఆత్మీయ సమ్మేళనంలో శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు, రిటైర్డ్ జీఎంలు, అధికారులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### లింగాపూర్ సర్పంచ్ అభ్యర్థి జాదవ్ రాజశేఖర్



లింగాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:

లింగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జాదవ్ రాజశేఖర్ శుక్రవారం రోజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅభివృద్ధే మా లక్ష ్యం అని గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని కోరారు. మీ నమ్మకమే నా బలంగా పని చేస్తానని పేర్కొన్నారు ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష ్యమని అన్నారు వాగ్దానాలే కాదు పనిచేసే నా సంకల్పమని ఈ ఒక్కసారి సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధే లక్ష ్యంగా పని చేస్తానని తెలిపారు. విద్యావంతులు కావడంతో గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి అంటున్నారు.

## పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ




బెల్లంపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలోని కాంటా, అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమం జిల్లా ఇన్చార్జి దాగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన దాగం శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ నాగుల కిరణ్ బాబు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు. జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే తన కోసం కాకుండా సమాజం కోసం, సమాజ శ్రేయస్సు కోసం తన సర్వసం ధారపోశాడన్నారు, వారి ఆశయ సాధనకై మనమంతా ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. వారి ఆశయ సాధనకై నిక్కచ్చిగా కృషి చేస్తున్నది బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అన్నారు. బీసీ రిజర్వేషన్స్ బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని, బిసి రిజర్వేషన్ కు ఆర్టికల్ నైన్త్ షెడ్యూల్ ద్వారా చట్టబద్ధత కల్పించాలన్నారు దాగం శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నాగుల కిరణ్ బాబు, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు రహీం బాబా, బెల్లంపల్లి పట్టణ నాయకులు తాటిపెల్లి అభిలాష్, అంగూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వివరాలు నమోదు చేసుకోవాలి



తాండూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :

మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని మంచిర్యాల డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.మాదారం ఐఎన్టియుసి కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, నాయకులు దామోదర్ రెడ్డి, పుట్ట శ్రీనివాస్, పాముల వెంకటేష్, బానేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్ని

### అధ్యక్షునిగా మహమ్మద్ గౌస్ బాయ్



బెల్లంపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణ ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల్లో 50 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. వారు మహమ్మద్ గౌస్ భాయ్‌ను అధ్యక్షునిగా, ఉపాధ్యక్షుడిగా షేక్ ఫైన్, కోశాధికారిగా మేడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అస్లాం మహమ్మద్ షేక్ బాబా, సహాయ కార్యదర్శిగా ఆసంపల్లి గోపి, న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ భాయ్ మాట్లాడుతూ ఫ్రూట్ మర్చంట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు, తోపు బండ్లు కోల్పోయిన ఫ్రూట్ వ్యాపారులకు తగు స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని ఆయన కోరారు. తన నియామకానికి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషి చేసిన ప్రతి సభ్యులకి గౌస్ కృతజ్ఞతలు తెలిపారు.

## పనులు వేగవంతం చేయాలి



బెల్లంపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, మందమర్రి రైల్వే స్టేషన్ల మధ్య నూతనంగా నిర్మిస్తున్న మూడో రైల్వే లైన్ పనులను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ మోతిలాల్ భూక్య, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ భార్గవ్ కృష్ణ సజ్జాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలోగా బెల్లంపల్లి, మందమర్రి రైల్వే స్టేషన్ల మధ్య మూడో రైల్వే లైన్ పనులు పూర్తయ్యే అవకాశాలున్నాయని సీఈ తెలిపారు. బెల్లంపల్లి యార్డు నుంచి మందమర్రి యాడ్ వరకు నూతనంగా నిర్మిస్తున్న రైల్వే లైన్ పనులను కూడా ఆయన పరిశీలించారు. మందమర్రి రైల్వే యార్డ్‌లో మూడో లైన్ కమీషనింగ్ ఫిబ్రవరి 23 నుండి ప్రారంభమవుతుందన్నారు. మూడో లైన్‌లో ట్రయల్ రన్ పనులను ఆయన పరిశీలించారు. మిగిలిన పనులు అధికారులు వేగవంతం చేయాలని, గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఈ ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ సీఈ భార్గవ్ కృష్ణ సజ్జా, ఈఈ ద్రోణాచారి, బెల్లంపల్లి ఎస్ఎస్ఈపిడబ్ల్యు నరేష్, ఎస్ఎస్ఈడబ్ల్యు ఓం ప్రకాష్, మూడో రైల్వే లైన్ కాంట్రాక్టర్ వై. రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

బెజ్జూర్,నవంబర్ 28, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలో శుక్రవారం సిఐ సంతోష్ కుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను సందర్శించి ఎన్నికల నియమావళి,పోలీసుల విధులపై సిబ్బందికి అవగాహన కల్పించారు.అనంతరం మండలంలో కేటాయించిన ఐదు నామినేషన్ సెంటర్లను పరిశీలించారు.అక్కడ ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని లేనిపక్షంలో చట్టం ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.బహిరంగ ప్రదేశాల్లో గుంపులు గుంపులుగా సంచరించకూడదని,ఎన్నికల సమయంలో అల్లర్లు జరగకుండా చూసుకోవాలని,ఓటర్లు అందరూ వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు.అల్లర్లు జరిగినట్లయితే స్థానిక పోలీసులకు లేదా 100 నెంబర్ కు కాల్ చేసి తెలపాలని,చట్టాన్ని ఎవరు అతిక్రమించకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సర్తాజ్ పాషా,సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసిల్దార్

బెజ్జూర్,నవంబర్ 28, ప్రభాతవార్త :
బెజ్జూర్ మండలంలోని బారెగూడ గ్రామంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లను అమ్మాలని,దళారులకు అమ్మి నష్టపోవద్దని వారు సూచించారు. సన్న రకానికి క్వింటాల్‌కు రూ.2389, బోనస్ రూ.500, సాధారణ రకానికి రూ. 2369 గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భీమ్లా నాయక్,ఏపీఎం మోహన్దాస్,విఒ అధ్యక్షురాలు శ్రీదేవి,సీసీ రంగయ్య పాల్గొన్నారు.

# నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు

కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమార స్వామి

దహెగాం, నవంబర్ 28, ప్రభాతవార్త :
నాటుసారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని కాగజ్ నగర్ రూరల్ సి ఐ కుమార స్వామి అన్నారు. దహెగాం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఎక్సైజ్ సిబ్బందితో కలిసి 5లీటర్ల నాటుసారా ను స్వాధీన పర్చుకొని నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న 100లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేశారు. ఒక బైక్ ని స్వాధీన పర్చుకొని వాహన పత్రాలను పరిశీలించారు. అనంతరం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు గురి కావద్దని అందరు మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ప్రజలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దహెగాం ఎస్ ఐ విక్రమ్,దహెగాం పోలీస్ సిబ్బంది పెంచికల్ పేట్ ఎస్ ఐ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో పోలీస్ సుబ్బంది


పట్టుకున్న నాటుసారాతో పోలీస్,ఎక్సైజ్ సిబ్బంది

## శబరిమల యాత్ర పూర్తి చేసిన స్వామికి ఘన సన్మానం


సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

రామకృష్ణాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త
అయ్యప్ప మాల వేసుకుని పాదయాత్ర ద్వారా శబరిమల యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న రమేష్ కన్నా స్వామికి రామకృష్ణాపూర్ విజయగణపతి ఆలయ ప్రాంగణంలో ఘన సన్మానం జరిగింది. ఆలయ అయ్యప్ప స్వాముల బృందం ఆయన్ని పూర్ణకుంభాలతో ఆహ్వానించి, పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అక్టోబర్‌లో మాల ధరించిన రమేష్ కన్నా స్వామి భక్తి, నిబద్ధతతో పాదయాత్ర పూర్తి చేసి అయ్యప్పయ్య దర్శించుకుని తిరిగి రావడం శుభపరిణామమన్నారు. ఇప్పటివరకు ఆరుసార్లు పాదయాత్ర చేసిన రమేష్ కన్నా, భవిష్యత్తులో మరో 14 సార్లు అయ్యప్ప యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వాములు కుమార్ స్వామి, రమేష్ సదానందం, దేవేందర్ చారి, శ్రీధర్ రెడ్డి తదితర అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే


నివాళులు అర్పిస్తున్న బీసీ జేఏసీ జిల్లా చైర్మన్, ఎమ్మార్పిస్ జాతీయ అధ్యక్షుడు

ఆసిఫాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:
బహుజనుల ఆరాధ్యదైవం మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపనర్ రమేష్ అన్నారు. కొమురం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ లో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మార్పు తీసుకరావచ్చుని, బహుజనుల చదువు కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి వారు చదువుకునే వీలు కల్పించారని తెలిపారు. అంటరానితనంపై ఎంతో పోరాటం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు రేగుంట కేశవ్, బీసీ సంక్షేమ సంఘం రైతు అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మేంగాజీ, మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు న్యాయవాది నీకుడే రవీందర్, అఖిలభారత మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగోశే శంకర్, వాంకిడి మాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబురావు, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు షేక్ అసాద్ వివిధ మండలాల మాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబానికి ఆరోగ్య చికిత్స కోసం ఆర్థిక సహాయం

సేవలో ఎల్లప్పుడూ ముందుంటాం

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి, నవంబర్ 28, ప్రభాతవార్త
మందమర్రి పట్టణానికి చెందిన అంతడుగుల కవిత ఆరోగ్య సమస్యతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరం ఉన్న తీవ్ర పరిస్థితిని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ దృష్టికి తీసుకెళ్లారు. పేద కుటుంబానికి చెందిన కవిత చికిత్స ఖర్చులను పరిస్థితి గమనించిన సొసైటీ సభ్యులు వెంటనే స్పందించి, ఈ సేవభ్యంలో మిట్టపల్లి సాయి తేజ పుట్టినరోజును పురస్కరించుకొని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున కవిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కవిత వంటి అవసరమున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉండటం మా సంస్థ ధ్యేయం అని తెలిపారు. మీ పరిసరాల్లో ఇలాంటి సమస్యలు ఉన్నవారు మాకు తెలియజేస్తే, సాధ్యమైనంత సహాయం అందించడానికి ముందుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి జావిద్ పాషా, చరణ్, సుందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న కమిటీ సభ్యులు

# ప్రభుత్వ కళాశాలలో సీపీఆర్పై అవగాహన

నేరడిగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీహెచ్‌సి వైద్యులు సద్దాం సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు వ్యక్తులు అకస్మాత్తుగా నిశ్చల స్థితిలో ఉన్నప్పుడు షాక్ గురైనప్పుడు వారిని ఎలా రక్షించాలో విద్యార్థులకు వివరించారు. సీపీఆర్ అత్యవసర పరిస్థితుల్లో ఒక వ్యక్తి ప్రాణాన్ని నిలబెడుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ సీపీఆర్ పద్ధతిని అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ అవసరమైన వారికి తప్పకుండా చేయాలని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ యం స్వామి, ఆరోగ్యకళాశాల నోడల్ అధికారి ఉపేందర్‌రెడ్డి, హెచ్ఎర్వో రవిందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, సాయన్న, హెల్త్ అసిస్టెంట్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు